విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా



ఆదివారం 17, మార్చి 2024 4పేజీలు

అమరజీవికి పోలీసు అధికారుల ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : జిల్లా వాసి "అమరజీవి" శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కె.తిరుమలేశ్వర రెడ్డి ఘన నివాళులు అర్పించారు. తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన చిరస్మరనీయులు శ్రీపొట్టిశ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటుంది. అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి అని అన్నారు. ఇలాంటి దృఢ సంకల్పం ఉన్న గొప్ప వ్యక్తి జన్మించిన స్థలంలో మనందరం విధులు నిర్వహించడం సంతోషంగా ఉందని అదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించుకొని స్మరించుకోవాలన్నారు. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, ఇతర పోలీసు అధికారులు ఘననివాళులు అర్పించారు.

జిల్లాలో పటిష్టంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి:జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్పేర్కొన్నారుదేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ ప్రకటించిన నేపథ్యంలో శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో శనివారం సాయంత్రం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చిందని, ఈ మేరకు జిల్లాలో పటిష్టంగా ఎన్నికల ప్రవర్తన నియమాలని అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సమయాత్తమైనట్లు ఆయన స్పష్టం చేశారు. భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ మేరకు దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ ప్రక్రియ జరగనుండగా, మన రాష్ట్రంలో నాలుగో విడతలో పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఏప్రిల్ 25 నామినేషన్ ప్రక్రియ ముగుస్తుందని చెప్పారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని, నామినేషన్ల విత్ డ్రాకు ఏప్రిల్ 29 చివరి తేదీగా చెప్పారు. మే 13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ ముగుస్తుందన్నారు. జూన్ 6 తో ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఏప్రిల్ 18న ఫామ్–1విడుదల చేస్తూఏఏప్రాంతాల్లో నామినేషన్లుస్వీకరిస్తామోతెలియజేస్తామన్నారు. నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా ఉంటారని, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సబ్ కలెక్టర్, కావలి, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆర్డీవోలు, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గానికి జాయింట్ కలెక్టర్, నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి మున్సిపల్ కమిషనర్, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డీవో నెల్లూరు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ కలెక్టర్ తెలుగు గంగ, ఉదయగిరి నియోజకవర్గానికి ఆత్మకూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వెంకటగిరి నియోజకవర్గానికి తిరుపతి సబ్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు సెలవు దినాల్లో మినహా అన్ని రోజుల్లో నామినేషన్లను స్వీకరించనున్నట్లు ఆయన చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సెక్యూరిటీ డిపాజిట్ గా 25 వేలు, అసెంబ్లీ నియోజకవర్గానికి రూ 10 వేలు చెల్లించాల్సి ఉంటుందని, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మినహాయింపు ఉంటుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నామినేషన్ తో పాటు అఫిడవిట్ ను అభ్యర్థులు ఫామ్ 26 ద్వారా అందజేయాల్సి ఉంటుందని, రిటర్నింగ్ అధికారి సమక్షంలో ప్రమాణం చేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేసే సమయంలో 100 మీటర్ల దూరం వరకే మూడు వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆర్వో చాంబర్లో అభ్యర్థితోపాటు మరో నలుగురికి ప్రవేశం ఉంటుందని చెప్పారు.జిల్లాలో 2460 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, నెల్లూరు రూరల్ సంబంధించి 10 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుకు ఈసీఐ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 2039215 మంది కాగా, పురుషులు 997908 మంది అని, స్త్రీలు 1041096,ఇతరులు 211మంది అని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో 53 ఎంసిసి బృందాలు, 78 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 81 ఎస్ఎస్‌టి బృందాలు, 20 వి ఎస్ టి బృందాలు నేటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై తమ విధులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సెక్షన్ 127 ఏ ప్రకారం అన్ని ప్రింటింగ్ ప్రెస్‌ల నిర్వాహకులు తాము ప్రచురిస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు, ఇతర ప్రచార ముద్ర ణపై ముందస్తుగా తమ అనుమతి పొందేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. అలాగే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ నాయకుల ఫోటోలు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రకటనలు, హోర్డింగులు ఈసీఐ నిబంధనల మేరకు తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. టీవీ ఛానళ్లు, సోషల్ మీడియా, వాట్సాప్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ ఛానల్ మొదలైన ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన మాధ్యమాలు ప్రసారం చేసే అభ్యర్థుల ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లను ప్రసారం చేసే ముందు ఎం సి ఎం సి కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నెల్లూరు కలెక్టరేట్ లోని డిఆర్డిఏ కార్యాలయం మిద్దె పైన సమాచార శాఖ ఆధ్వర్యంలో మీడియా సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. పాత్రికేయులు ఎటువంటి ఫేక్ వార్తలను ప్రసారం చేయవద్దని, ప్రసారం చేసే ముందు వార్తలకు సంబంధించి ఏదైనా సందేహం ఉన్నచో మీడియా సెంటర్లో 24 గంటలు సమాచార శాఖ అధికారులు అందుబాటులో ఉంటారని, వారి ద్వారా పూర్తి వివరాలు తెలుసుకొని వార్తలు ప్రచురించాలన్నారు. అలాగే పత్రికల్లో చెల్లింపు వార్తలు (పెయిడ్ న్యూస్) ప్రచురించవద్దని, పెయిడ్ న్యూస్‌పై ఎంసిఎం సి ప్రత్యేక నిఘా పెట్టినట్లు కలెక్టర్చెప్పారు.ఓటర్లందరూ సెల్ ఫోన్ లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఎపిక్ నెంబర్ ఆధారంగాతమ ఓటుఏ పోలింగ్ కేంద్రంలోఉందో తెలుసుకోవచ్చు అన్నారు. తమ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల వివరాలు కూడా నో యువర్ కాండేట్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు. ఓటరు జాబితా కి సంబంధించిన ఓటరు తొలగింపులు ఇక ఉండవని, కొత్త ఓట్లు మాత్రం నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు, ఓటర్లందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పాత్రికేయులు జిల్లా అధికార యంత్రాంగం తో సమన్వయంతో పని చేయాలని, మీడియా భాగ స్వామ్యం ఎన్నికల ప్రక్రియలోఅత్యంత కీలకమని చెప్పారు. ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను చేపట్టినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, డిపిఆర్ఓ మోహన్ రాజు, ఇంజనీర్ కిషోర్, ఎలక్షన్సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జిల్లాలో వైసిపి అభ్యర్థులు దాదాపుగా అందరూ సిటింగ్ ఎమ్మెల్యేలే

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ 175 మంది అభ్యర్థులను, 25 పార్లమెంటు స్థానాలకు గానూ 24 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ఇవాళ ప్రకటించారు. మధ్యాహ్నం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రార్థనలు నిర్వహించిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అనంతరం జాబితాను విడుదల చేశారు. జాబితాలోని పేర్లను మంత్రి ధర్మాన ప్రసాదరావు చదివి వినిపించారు. నెల్లూరు పార్లమెంటు స్థానానికి వేణుంబాక విజయసాయి రెడ్డి, తిరుపతి పార్లమెంటు స్థానానికి సిట్టింగ్ ఎంపి మద్దెల గురుమూర్తిని అభ్యర్థులుగా ప్రకటించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలకు గానూ పెద్దగా మార్పులేవి చేయలేదు. 5 మంది సిట్టింగ్ లకు అక్కడే టిక్కెట్లు ఖరారు చేయగా మిగిలిన 5 చోట్ల ప్రస్తుతం ఇంఛార్జులుగా కొనసాగుతున్న వారికే అవకాశం కల్పించారు. నెల్లూరు సిటీ నుండి ఖలీల్ అహ్మద్, నెల్లూరు రూరల్ నుండి ఆదాల ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి నుండి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కోవూరు నుండి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, కావలి నుండి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆత్మకూరు నుండి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి నుండి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, వెంకటగిరి నుండి నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి, గూడూరు నుండి మేరుగ మురళీధర్, సూళ్లూరుపేట నుండి కిలివేటి సంజీవయ్యలు పోటీ చేయనున్నారు. ఇక ఇటీవలే నెల్లూరు జిల్లాలో చేరిన కందుకూరు నియోజకవర్గం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డిని తప్పించి ఆయన స్థానంలో బుర్రా మధుసూదన్ యాదవ్ ను పోటీకి దించారు. మొత్తానికి ఉమ్మడి నెల్లూరు జిల్లాకు సంభందించి టికెట్ల కేటాయింపు విషయంలో వైసీపి పెద్దగా మార్పులేమీ చేయలేదు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే ఆనీల్ కుమార్ యాదవ్ కు నరసారావుపేట పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించారు. ఆయన స్థానం ఖలీల్ అహ్మద్ ను పోటీకి పెట్టారు. వైసీపి ఎమ్మెల్యేగా ఉన్న ఉదయగిరి మేకపాటిచంద్రశేఖర్ రెడ్డి, వెంటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు టిడిపి చెంతకు చేరడంతో ఆయా స్థానాల్లో వేరే వారికి అవకాశం కల్పించారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న వైసిపి- సందిగ్ధంలో టిడిపి క్యాడర్

విశాలాంధ్ర– మనుబోలు : సర్వేపల్లి నియోజకవర్గం మనుబోలు మండలంలో వైసిపి ప్రచారంలో దూసుకు వెళ్తుంది ఎన్నికల కోడ్ ముందే గడపగడపకి తిరుగుతూ అధికార పక్షం కాకాని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. మరోవైపు టిడిపి అభ్యర్థి ప్రకటించకపోవడంతో టిడిపి క్యాడర్ సందిగ్ధంలో లో మునిగి తేలుతుంది. ముఖ్యంగా రెండుసార్లు ఓటమి పాలైన సోమిరెడ్డి మూడోసారి తమ క్యాడర్ తో పాటు గత సంవత్సరం రోజులుగా ప్రజల్లోనే తిరుగుతూ ప్రజలకి దగ్గరవుతూ ఈసారి తనను గెలిపించాలని ప్రార్థిస్తూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలను విజయవంతం చేసుకుంటూ నాయకులు, కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ వస్తున్నారు.కానీ ఇంతవరకు ఆయనకు టికెట్ కేటాయించకపోవడంతో ఆయన కూడా కొంత నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది.మూడవ జాబితాలో నైనా ఆయన పేరు ప్రకటిస్తే పార్టీకు పార్టీ కేడర్ కు మరింత ఊపు వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా పక్క నియోజకవర్గాలతో పోలిస్తే సర్వేపల్లి లో 2014లో 6000 ,2019లో 14000 మెజార్టీతో కాకాని గోవర్ధన్ రెడ్డి విజయం సాధించారు. ప్రస్తుతం టిడిపి కూటమీకు జనసేన బిజెపి చేరడంతో కొంత శాతం ఓట్లు టిడిపికి ప్లస్ అయ్యాయని సర్వేపల్లి లో కూడా టిడిపి విజయం సాధించే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. సమీకరణాలు ఈ విధంగా ఉన్న టిడిపి అధిష్టానం సోమిరెడ్డికి టికెట్ కేటాయించక పోవడంలో అంతర్యం ఏమిటని పలువు చర్చించుకుంటున్నారు. మరోవైపు వైసీపీ క్యాడర్ గ్రామ గ్రామాల్లో బలంగా ఉండడమే కాకుండా ప్రచారంలో ఏ మాత్రం తగ్గ కుండా మూడోసారి గెలుపే ధ్యేయంగా నాయకులు కార్యకర్తలు ఇప్పటికే నడుం బిగించారు. జిల్లావ్యాప్తంగా సర్వేపల్లి నియోజకవర్గం వైపు ప్రజలు చూస్తుండడంతో మంత్రి, మాజీ మంత్రి మధ్య పోరు మరోసారి రసవత్తరంగా సాగడం ఖాయం అనిపిస్తుంది.ఇప్పటికే ఇరు పార్టీలో చేరికల కార్యక్రమంలో జోరుగా కొనసాగుతున్నాయి. మరి కొద్ది రోజులు ప్రచారంలో గడిస్తే ఎవరికి అనుకూల పవనాలు ఇస్తున్నాయో తెలియ వస్తుంది. ఏది ఏమైనా మరోసారి సర్వేపల్లిలో రసవత్తర పోరు సాగనుంది.

సుడిగాలి పర్యటన చేపట్టిన కావ్య క్రిష్ణారెడ్డి

- వైసీపీ నుండి టీడీపీ లోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలంలో తెలుగుదేశం - జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి శనివారం సుడిగాలి పర్యటన చేపట్టారు. తాళ్లపాలెం పంచాయతీ, అన్నగారి పంచాయతీ లోని అన్ని గ్రామాల్లోని నాయకులతో సమావేశం నిర్వహించారు. రెండు పంచాయతీల్లోని ప్రతి గ్రామానికి వెళ్లిన ఆయన స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో పాటించవలసిన విధానాలను వివరించారు.. ఎలాంటి మనస్పర్ధలు లేకుండా ప్రతి నాయకుడు పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు. తమ గ్రామానికి వచ్చిన తమ నేతకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. యువత బాణా సంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, మండల పరిశీలకులు కంఢ్లగుంట మధుబాబు నాయుడు, తెలుగుదేశం - జనసేన పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహాలకు ముసుగులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :

కందుకూరు పట్టణంలో ఈరోజు ఈసీ విడుదల చేసిన ఎలక్షన్ కోడ్ సందర్భంగా కందుకూరు పట్టణంలో ఉన్న విగ్రహాలకు కందుకూరు మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణారెడ్డి వాటికి ముసుగులు వేయించారు. అలాగే కందుకూరు పట్టణంలో బహిరంగంగా ఉన్న నాయకులు మరియు పార్టీ ఫ్లెక్సీలు అన్నిటిని కూడా తొలిగించారు. మరియు కందుకూరు పట్టణంలోని సచివాలయం అన్నిటిలో ఉన్న పార్టీ ఫోటోల కు ముసుగులు వేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు మరియు ప్లానింగ్ సెక్షన్ సచివాలయ అధికారులు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగళం జనసమీకరణకు పార్టీ నాయకులకు బాధ్యతలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయ ఆదేశాల మేరకు ప్రజాగళం సభ జన సమీకరణ కు పెదకూరపాడు పరిశీలకులుగా వెళ్లి ఆదివారం చిలకలూరి పేట లో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో జరగనున్న ప్రజాగళం భహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెదకూరపాడు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులను తరలించేందుకు ఏర్పాట్లు చేసి, బారీ భహిరంగ సభను విజయవంతం చేయడంలో భాగస్వామ్యులు అవ్వవలసినదిగా పెదకూరపాడు కూటమి ఉమ్మడి అభ్యర్థి, సోదరులు భాష్యం ప్రవీణ్ని, పెదకూరపాడు తెదేపా మండల అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ తోటి అమరావతి మండల పరిశీలకులు చిలకపాటి మధుబాబు, కోడూరు మండల పరిశీలకులు గొరిపాతల మోషేతో కలిసి తెలియజేశారు.

రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి

విశాలాంధ్ర - కావలి : రాక్షస పాలన నుండి ప్రజలకు నేటితో విముక్తి లభించిందని కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు.. శనివారం టీడీపీ కార్యాలయం వద్ద టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విలేఖరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ రావడంతో ఇక రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఉంటుందన్నారు. గడిచిన 5 సంవత్సరాల దుష్పపాలన నుండి ప్రజలకు విముక్తి లభించిందన్నారు. ఈ వైకాపా అరాచకాలు ఇక సాగవని, ప్రజలు అందరూ ధైర్యంగా బయటకు రావాలన్నారు. మరో 60 రోజుల్లో పూర్తి స్వేచ్ఛ వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ ఇంటికి పంపటానికి సిద్ధంగా ఉన్నారని, జగన్ రెడ్డి ఐదేళ్ల విధ్వంసక, విద్వేష పాలనతో రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన 28 పథకాలు, బీసీలకు చెందిన 30 పథకాలు, మైనారిటీలకు చెందిన 11 పథకాలను రద్దుచేసి వందలాది మందిపై మారణహోమం సృష్టించిన జగన్ రెడ్డి పాలనకు ముగింపు పలికే సమయం ఈరోజుతో మొదలైందన్నారు. ఐదేళ్ల మ్యానిఫెస్టోలో 30 శాతం హామీలను కూడా అమలు చేయకుండా, అన్ని వర్గాల వారిని వంచించిన జగన్ రెడ్డిని శాశ్వతంగా రాజకీయ సమాధి చేయడం ఖాయం అన్నారు. జగన్ రెడ్డికి ఓటు వేయొద్దని రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లెలు చెప్తున్నారన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచే కాకుండా ఈ రాష్ట్రం నుంచి కూడా ప్రజలు తరిమి కొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్ యాదవ్‌ను గెలిపించండి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : పేదవాడి కష్టం తెలిసిన వాడు, జగనన్న మాటకు కట్టుబడి కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడిన బుర్రా మధుసూదన్ యాదవ్ ను గెలిపించండి. అందుబాటులో వుండి ప్రజా సేవ చేస్తారు అని బుర్రా లక్ష్మీ తెలిపారు. స్థానిక ఏకలవ్య నగర్ లో జరిగిన ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించారు. అసెంబ్లీ అభ్యర్థిగా బుర్రా మధుసూదన్ యాదవ్, పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి కి చెరొక ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ వైయస్సార్ సిపి నేతలు నగళ్ళ నారయ్య, మస్తాన్ వలీ, పి.వి రమణయ్య యాదవ్, డి సి హెచ్ మాలకొండయ్య, దాసరి మాల్యాద్రి, ప్రసన్న కుమారి, గణేషం గంగిరెడ్డి , షేక్ బికారి, పరిశుద్ధ రావు, చీమకుర్తి కృష్ణారెడ్డి, షేక్ రహీం, ఆర్ మహేష్, చనమాల కోటేశ్వరరావు,యడ్ల మాధవరెడ్డి, చుండి ఈశ్వర రావు, పోటు శ్రీను, యస్ శ్రీకాంత్,ఎ.శివకృష్ణ, కుమార్ స్వామి, ఆదిలక్ష్మి, పగడాల నాగూర్, కామాక్షి, జాస్మిన్, పఠాన్ అయ్యూబ్ ఖాన్, మధన్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఇంటి దగ్గర మహిళలు ఎదురేగి జగనన్న వలన మాకు మేలు జరిగింది. ఆయన పంపిన మధన్నను గెలిపించుకునే బాధ్యత మాది అని సంతోషంతో తెలిపారు.

ఉదయగిరి కోటపై టిడిపి జెండా ఎగరాలి: కాకర్ల

విశాలాంధ్ర- కొండాపురం: మండలంలోని సాయి పేట పంచాయతీ పరిధిలో ఉన్న ఇసుక పాలెం గ్రామంలో శనివారం ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేఅభ్యర్థి కాకల సురేష్ పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక పాలెం గ్రామంలో డ్రైవింగ్ సౌకర్యం లేదని డ్రైనేజ్ సౌకర్యం లేదని మంచినీరు లేక అవస్థ పడుతున్నారని అన్నారు తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామానికి తారు రోడ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు.

వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములుజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో బండ్లమిట్ట సెంటర్ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవిసత్రాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం చేసిన ప్రాణత్యాగాన్ని తెలుగు జాతి ఎన్నటికీ మరువలేదు అని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు సేవ పట్టుదల నేటి యువతకు ఎంతో ఆదర్శమని అన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో సర్జన్ డాక్టర్ ధర్మతేజ చేతుల మీదుగా రోగులకు పండ్లు, బిస్కెట్స్, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ధర్మ తేజ మాట్లాడుతూ కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ వారి ఆధ్వర్యంలో నిరంతరం చేస్తున్న సేవలు ఎనలేనివి అని అన్నారు. .ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు(ఎల్ ఐ సి ఏజెంట్), సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరీ పేరూరి లలిత ,%=జూ%.గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు,గుర్రం అల్లూరయ్య, కోట నరసింహం,కొణిజేటి విజయ్, బీరేళ్ల వేణుగోపాలరావు, ఇస్కాల మధుసూదన్ రావు,గోనుగుంట వేణు గోపాలరావు, నల్లమల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

: పీర్ల శివ రాజేష్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గ హెచ్ఎంటివి రిపోర్టర్ హరిబాబు గత సోమవారం విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో కాలి ఎముక విరిగి చికిత్స పొందుతున్నారు. రిపోర్టర్ హరిబాబు ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయ లను హరిబాబుకి హెచ్ఎమ్‌టీవి స్టేట్ కోఆర్డినేటర్ పీర్ల శివరాజేష్ అందించారు. అదేవిదంగా జిల్లా బ్యూరో శ్రీనివాస్ నాయక్ హరిని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎంటివి రిపోర్టర్లకు ఏసమస్య వచ్చిన అండగా ఉంటామని స్టేట్, జిల్లా బ్యూరోలు వివరించారు. రిపోర్టర్ హరిబాబు కోఆర్డినేటర్ శివ రాజేష్ కు జిల్లా రిపోర్టర్ శ్రీనివాస్ నాయక్ మరియు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: ప్రతి ఒక్కరు తప్పని సరిగా తాము తీసుకునే ఆహారంలో పోషక విలువలు కలిగి ఉండేలా చూసుకోవాలని ఐసిడిఎస్ ముత్తుకూరు సెక్టార్ సూపర్వైజర్ అమ్మనమ్మ, పంటపాలెం సెక్టర్ సూపర్వైజర్ సుబ్బమ్మలు తెలిపారు. శనివారం. పోషణ్ పక్వాడ్ కార్యక్రమం సెక్టార్ పరిధిలోని దమ్మాయిపాలెం అంగన్వాడీ కేంద్రంలో జరిగింది. అలాగే ముత్తుకూరు సెక్టార్లోని కృష్ణపట్నం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా బాలింతలు, గర్భవ తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బాలింతలు గర్భవతులు తప్పనిసరిగా చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ అమ్మనమ్మ, అంగన్వాడి వర్కర్లు విమలమ్మ, సునీత, మేరమ్మ, పెంచలమ్మ, శాంతి, పోలంరాజు గుంట, దమ్మాయిపాలెం అంగన్వాడీ వర్కర్లు చంద్రమ్మ, మల్లీశ్వరి, ఎ.డబ్లు. టి రమాదేవి, స్థానిక వైసీపీ నాయకులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి

ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర- ఓలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారి పల్లి పంచాయతీలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆదాయం వివిధ రూపాల్లో ఆదాయం అష్టోత్తరం రూ 7150 కుంకుమార్చన రూ28480 వివాహములు రూ. 12000 తలనీలాలు రూ. 29025 వాహన పూజలు రూ. 2920 ప్రత్యేక దర్శనము రూ. 2.30.900 స్థల పురాణము రూ. 880 రూము అద్దెలు రూ. 32540 కవర్లు రూ. 6000 లడ్డు ప్రసాదములు రూ. 2.13.230 అన్నదానము రూ. 1.83.100 విరాళములు రూ23050 మొత్తము శ్రీ మాల్యాద్రి లక్ష్మి స్వామి మాలకొండ ఆదాయము 7.69.275 వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహస్వామి మాలకొండ ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలియజేశారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి

కళ్యాణ మహోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవ



విశాలాంధ్ర - రాపూరు : పెనుశిలలక్ష్మీ నర సింహస్వామి వార్లకు ఉదయం గం.4 అభి షేకం, గం.10.30.లకి కళ్యాణో త్సవం, మరియు సాయంత్రం గం. 5.30.లకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేద పండితుల మంత్రోచ్చరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగానిర్వ హించారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వ హణాధికారి కె వి సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో కృష్ణపట్నం పోర్ట్‌లో శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆదాని కృష్ణపట్నం పోర్టులో రసాయన, జీవ, రేడియోలాజికల్ న్యూక్లియ సంఘటనలు జరిగినప్పుడు ఏ విధంగా ఎదుర్కొనాలి వంటి విషయాలపై సంబంధిత అధికారులకు మాక్ డ్రిల్ నిర్వహించారు. గత మూడు రోజులు పాటు కోస్ట్ గార్డ్, పోలీసు,ఫైర్ సెక్యూరిటీ, కస్టమ్స్, పోర్టు లోని సంబంధిత అధికారులకు శిక్షణ అవగాహన నిర్వహించారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ మూడు రోజుల శిక్షణ అనంతరం మాడ్రిల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదాని కృష్ణ పట్నం పోర్టు సిఓఓ రాజన్ బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల ప్రాథమిక శిక్షణ అనంతరంకెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్ న్యూక్లియర్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్‌పై నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో పోర్టులో ఇచ్చినటువంటి శిక్షణ చాలా కీలకమైన దన్నారు ఏదైనా విపత్తును ఎదుర్కోవడానికి సరైన సమయంలో ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఏదైనా ఓడరేవు లేదా విమానాశ్రయం ప్రత్యేకతను స్పందించి విపత్తును నుంచి కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ సీనియర్ కన్సల్టెంట్. రజనీష్ పిప్పాని బృదం ఆల్ ఇండియా నుండి ఫ్యాకల్టీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ న్యూఢిల్లీ నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ న్యూఢిల్లీ అలాగే బెంగుళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ నుండి ఫ్యాకల్టీగా విచ్చే శారు. జిల్లా విపత్తు నిర్వహణ అథారిటి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై. వీర శేఖర్, ఎకెపిఎల్ హెడ్ కార్పోరేట్ అఫైర్స్ కె. ఎం. రామ్, హెచ్ఆర్ డిజిఎం సిహెచ్.శ్రీనివాసులు, సెక్యూరిటీ సీనియర్ మేనేజర్ కుమార్, పోర్ట్ అగ్నిమాపక శాఖ ఇన్‌ఛార్జ్ జి. రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు

మానాన్న మాటిస్తే తప్పరు:నారాయణ కుమార్తె షరిణి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : నెల్లూరు నగరం 3వ డివిజన్ అంబేద్కర్ నగర్ హైవేతదితరప్రాంతాల్లో బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరిణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె డివిజన్లోని ప్రతి ఇంటికెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు గిరిజనులు వారి సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సారి మా నాన్న గెలిపించండిమీ సమస్యలన్నీ తీర్చే బాధ్యతను నేను తీసుకుంటామనని ఆమె వారికి హామీ ఇవ్వడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా నిరుపేద చిన్నారులకు ఆమె దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం షరిణి మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నివసించే నిరుపేదలందరూ చాలా కష్టంగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మా నాన్న ఈ డివిజన్‌లోని పర్యటించి ప్రతీకుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారన్నారు. నెల్లూరు నగరం ఇంత అభివృద్ధి చెందిందంటే అందుకు నారాయణ కారణమన్నారు. నెల్లూరుసిటీలో ప్రధాన సమస్య దోమలు అని తెలిపారు. దోమలు లేని నగరంగా మార్చాలంటేఅది ఒక్క నారాయణకే సాధ్యమవు తుందన్నారు. 90 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తి చేశారని చివరిలో 10 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అధికారంలోకి రాగానే ఫస్ట్ ఈ ప్రాజెక్టును పూర్తిచేసి దోమలు లేని నెల్లూరుసిటీగా తీర్చిదిద్దుతారనిఆమె ప్రజలకిహామీ ఇచ్చారు. నారాయణనుభారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఇంటూరికి గొల్లపల్లి శుభాకాంక్షలు

విశాలాంధ్ర–లింగసముద్రం : టిడిపి కార్యాలయంలో టిడిపి కందుకూరు అసెంబ్లీ అభ్యర్థిగా అధిష్టానం ఎంపిక చేసిన ఇంటూరి నాగేశ్వరరావు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నది టిడిపి ప్రభుత్వ మేనని కందుకూరు నియోజకవర్గంలో నాగేశ్వరరావు ఘన విజయం సాధించనున్నారని అందుకు అనుగుణంగా టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుకు సాగనున్నారని టిడిపి విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు.

జలదంకిలో ఘనంగా అమరజీవి జయంతి

విశాలాంధ్ర–జలదంకి: మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రంధి రాజగోపాల్ గుప్తా ఆధ్వర్యంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి కార్యక్రమం జలదంకిలో ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంధి రాజగోపాల్ గుప్తా మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ఆంధ్రుల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష చేస్తూ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. బాషా సంయుక్త రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి మహోన్నత వ్యక్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు పబ్బి శెట్టి జనార్ధన్, మద్దుల రమేష్, పువ్వాడ సురేష్, పబ్బిశెట్టి కిరణ్, గ్రంధి సాయి కుమార్,పెసల మురళి, చవల పాంచ జన్యం, సత్యనారాయణ, వేణుగోపాల్ జలదంకి వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పాపకన్ను సమక్షంలో వైసిపిలో చేరిక

విశాలాంధ్ర–రాపూరు : రాపూరు వైఎస్ ఆర్ సిపి నాయకుడు బొద్దు అవినాష్ రెడ్డి అధ్వర్యాన ఆదివారం మండల వైఎస్ఆర్ సిపి ప్రముఖులు పాపకన్ను మధుసూదన్ రెడ్డి సమక్షంలో 250 మంది యువతతో వైఎస్ఆర్ సిపి లో చేరు తున్నట్లు తెలియజెసారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లా డుతూ ఆదివారం ఉదయం లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని యువతతో ర్యాలీగా రాపూరులోని మద్దుల మడుగు సెంటర్ లోని వైఎస్ఆర్‌సి కార్యాలయంలో పాపకన్ను మధుసూదన్ రెడ్డి సమక్షంలో 250 మంది యువతతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చెరుతున్నట్లు తెలియజెసారు. వీరితో పాటు లోకేష్, మనోజ్‌రెడ్డి, పాపయ్య, శీను, ప్రసన్న యువత పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర–గుడ్లూరు: అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు 123వ జయంతి సందర్భంగా గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ఆర్యవైశ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అల్పాహారంగా పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల ఆర్యవైశ్య అధ్యక్షులు కొత్తూరు శ్రీనివాసులు ,వాణిజ్య విభాగం అధ్యక్షులు అమరా మాల్యాద్రి ,గుడ్లూరు మండల ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి ఇన్నమూరి గరటయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏలతో సమావేశం

విశాలాంధ్ర–జలదంకి: మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వాసు అధ్యక్షతన వీఆర్‌ఏ లతో సమావేశం శనివారం జరిగింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల నియమావళిపై వీఆర్‌ఏలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భరత్, ఆర్ఐ శ్రీనివాసులు వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

అబ్దుల్ అజీజ్‌తో శాంత కుమారి భేటీ

విశాలాంధ్ర–నెల్లూరు టౌన్: నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో నెల్లూరు నగరంలోని హరినాధపురం లో గల వారి నివాసంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శాంత కుమారి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ముందుగా అబ్దుల్ అజీజ్ సతీమణి షర్మిల శాంత కుమారికి శాలువా కప్పి ఆహ్వానించారు. అనంతరం శాంత కుమారి అబ్దుల్ అజీజ్ దంపతులను శాలువా బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు

ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

విశాలాంధ్ర–ఉదయగిరి: మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి మొదటిగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కళాశాల డీన్ గోపీకృష్ణ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు భాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరాహార దీక్ష చేశారని ఆ దీక్ష సమయంలో అమరులయ్యారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ఎన్ కిషన్ తేజ్ అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చిన రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర–కొండాపురం : కొండాపురం ఎస్సీ కాలనీలో దాదాపు 200 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ కాలనీకి మంచినీటి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. వేసవి వచ్చిందంటే ఈ కాలనీ మహిళల బాధలు వర్ణనాతీతం. బిందెలు చేతబట్టి దూరాన ఉన్న నీటి వనరుల వద్దకు వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సి వచ్చేది. ఈ సమస్యను స్థానిక మహిళలు ఇటీవల ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి మంచి నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. దీంతో మహిళలు తమ కష్టాలు తీరాయని ఆనందపడుతున్నారు. సమస్యను పరిష్కరించిన రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతు తెలిపిన విడవలూరు నాయకులు

విశాలాంధ్ర–నెల్లూరు : కోవూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని విడవలూరు మండల మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో విడవలూరు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

వెంకటగిరి వైసిపి అభ్యర్థిగా నేదురుమల్లి
సంబరాలలో మండల నాయకులు

విశాలాంధ్ర–రాపూరు : రాపూరు సెంటర్లో వైఎస్ఆర్ సిపి సంబరాలు వెంకటగిరి నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని పార్టీ అధిష్టానం ప్రకటించిన సంద ర్భంగా రాపూరులో మండల నాయకులు నాయకులు బొట్లు ప్పే స్వీట్లు పంచి సంబరాలు చేసుకు న్నారు. ఈ సంబరాలలో రాపూరు మండల జెసి ఎస్ ఇంచార్జీ దండొలు లక్ష్మీనారాయణ రెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంట్ వైఎస్సార్ సీపీ మైనారిటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా, మండల వైఎస్ఆర్ సిపి నాయకులు బొద్దు మధుసూదన్ రెడ్డి, తెగచర్ల ఎంపిటిసి ఈగ బుజ్జిరెడ్డి, మాదమాల పిచ్చి రెడ్డి, ఏటూరి బ్రదర్స్ మొరళీ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, షాదీ మంజీర్ చెర్మన్ గౌస్ పీర్ ,దాసరి రమణయ్య రేపూరి వరబాబు, యువనాయకులు బొద్దు అవినాష్ రెడ్డి, గోమసాని శ్రీను, గోళ్ళ పాపయ్య, మనోజ్ రెడ్డి, మాతంగి ప్రసన్న నాయకులు యువత,కార్యకర్తలు సంబరాల్లో పాల్గొన్నారు.

నేదురుమల్లికి శుభా కాంక్షలు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర – రాపూరు :వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా రాపూరు మండల వ్యవసాయ సలహా మండలి చెర్మన్ రవీంద్ర రెడ్డి, గోనుపల్లి మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ మంత్రినారాయణని కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-నెల్లూరు : మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణని గోమతి నగర్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో జనసేన నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనసేన జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు ధర్మవరం సుబ్బారావు, మాజీ మున్సిపల్ వైస్ పర్సన్, తాళ్లపాక అనూరాధ, నగరాధ్యక్షులు మామిడాల మధులతో కలిసి నారాయణ నెల్లూరు సిటీలోని28 డివిజన్లకు సంబంధించిన ఇన్‌చార్జిలు, జనసేన నాయకులు,కార్యకర్తలు, వీరమహిళలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారాయణ వారితో సుదీర్ఘంగా చర్చించారు. మేమంతా మీ వెంటే నడుస్తామనినెల్లూరులో టిడివి జనసేన బిజెపిల ఉమ్మడి కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగానే ప్రతి జనసైనికుడు పని చేస్తామని నారాయణకి హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకులకిషోర్, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్, జిల్లా సెక్రటరీ హరిరెడ్డి, పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, కృష్ణవేణి, ప్రచారకమిటీ ఇన్‌చార్జి సురేష్, రవికుమార్, నాగరత్నం, నందిని తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : అమరజీవి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వాసి కావడం, ఆయన పేరుతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా జిల్లాకు పేరు రావడం జిల్లా వాసులుగా మనకెంతో గర్వకారణం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం భారతదేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఆయన స్ఫూర్తితో దేశంలో ఎన్నో సరికొత్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు.

వేమిరెడ్డి నివాసం వద్ద కోలాహలం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు నగరంలోని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసం వద్ద అభిమానుల కోలాహలం నెలకొంది. శనివారం విడవలూరు మండలం మాజీ ఎంపీపీ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో సుమారు 300 మంది మహిళలు కోవూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నాగేశ్వరావు మాట్లాడుతూ ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. వారిద్దరూ గెలిస్తే కోవూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. తనను కలిసి అభినందించిన మహిళలకు కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతి కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు పట్టణం 5వ వార్డు బృందావన కాలనీలో తెలుగు దేశం పార్టీ జెండాను కందుకూరు నియోజక వర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు దాసరి ప్రమోద్ స్థానిక నాయకులు గేరా నరేష్, పాలేటి కోటేశ్వరరావు జంగాల రాఘవ, ఉండ్రాళ్ళ సతీష్, జంగాల వెంకటరావు, కసుకుర్తి అక్షయ్, శీలం ప్రదీప్, జమ్మలమడుగు అనురాధ, గుడిపూడి యశోద, ముప్పాళ్ళ పూజిత నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, కూనం నరేంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, చుండూరి శ్రీనివాసులు, షేక్ సలాం, ముచ్చు వేణు సవిడిబోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, షేక్ ఫిరోజ్ పాండురంగయ్య, గౌస్ బాషా, వడ్లమూడి చెంచు నారాయణ, ముప్పవరపు వేణు, మచ్చ మనోహర్, గుమ్మా శివ, పసుపులేటి నరేష్, దారం విజయకుమార్, నందికర్మ లక్ష్మణరావు, షేక్ మమ్ముషా మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

అమరజీవి త్యాగనిరతి వెలకట్ట లేనిది: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతి వెలకట్టలేనిదని తెలుగు ప్రజల గుండెల్లోఆయనస్థానంఎల్లప్పుడూ పదిలమని జిల్లా కలెక్టర్ నారాయణన్ అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శనివారం నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ కూడలిలో గల అమరజీవి విగ్రహానికి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. దేశ చరిత్రలో ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు నేటికీ ప్రజల మనస్సుల్లో నిలిచిపోయారని, వారిలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఒకరన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఎన్నో ఉద్యమాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు గాంధీజీ వెంట నడిచారన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ఆయన ప్రాణత్యాగం ఫలితమేనన్నారు. తెలుగు జాతిని సంఘటిత పరుస్తూ ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఏర్పాటుకు శ్రీ పొట్టి శ్రీరాములు కారణం అయ్యారని కలెక్టర్ అన్నారు. స్వాతంత్ర్య సమరంలో తెలుగు వారి పాత్ర ఎనలేనిదని కలెక్టర్ తెలిపారు. దైనందిన జీవితంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జీవితాన్ని వారి ఆశయాన్నిస్ఫూర్తిగాతీసుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావడంతో పాటు అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాల అమలులో జిల్లాను ముందంజలో నిలిపేందుకుప్రతిఒక్కరూ తమవంతుకృషి చేయాలని కలెక్టర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ప్రజాప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి అధికారి పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు తనిఖీలు, అక్రమ మద్యం, డబ్బు రవాణా, ఎవరైనా ఆయుధాలు కలిగి ఉన్నారా అన్న అంశాలపై ఎప్పటికప్పుడు సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బహిరంగ ప్రదేశాలలో రాజకీయ నాయకులకు సంబంధించిన పోస్టర్లు బ్యానర్లు ఫ్లెక్సీలు వాల్ పోస్టర్లు తక్షణమే తొలగించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం కావలి డిఎస్పి వెంకటరమణ సీఐ గిరిబాబు తో నియోజకవర్గంలోని శాంతి భద్రతలపై చర్చించి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పెట్టారన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయక రిటర్నింగ్ అధికారి నెహ్రూ బాబు పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమాలు రద్దు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లాలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికల కమిషన్ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ శనివారం విడుదల చేసిందని ,దీనితో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన తెలియజేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి స్పందనలో అర్జీలు ఇవ్వడానికి రావద్దని ఆయన ఆ ప్రకటన తెలియజేశారు.

పార్టీగెలుపు కోసం

అకుంఠిత దీక్షతో పని చేయండి : విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఐదు సంవత్సరాలకృషితో అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాటురాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించిన మన పార్టీని మరో సారి గెలిపించి, ఏపీలో సంక్షేమ రాజ్యం నిరంతరా యంగా కొనసాగడానికి వచ్చే ఎన్నికలకు మనమందరం అకుంఠిత దీక్షతో పనిచేయాలని వైఎస్ఆర్ సిపి నెల్లూరు పార్లమెంటు సమన్వయకర్త, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు, జేసీఎస్ మండల ఇంచార్జ్‌లు,జేసీఎస్ జిల్లాకోఆర్డినేటర్లు, అసెంబ్లీ నియోజక వర్గాల పోలింగ్ బూత్ కమిటీల ఇంచార్జ్‌లతో నెల్లూరు జిల్లా కార్యాలయంలో విజయసాయిరెడ్డి నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి నుంచి అత్యంత కీలకమైన పోలింగ్ బూత్ స్థాయి వరకూ ఎన్నికల కార్య క్షేత్రంలో అత్యంత ప్రధాన భూమిక నిర్వహించే మీ అందరితో భేటీ కావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో పార్టీ విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీకి వెళ్లిన వారు వైఎస్ఆర్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలో చేరి కన్నతల్లి లాంటి పార్టీని వెన్నుపోటు పొడిచిన వారికి ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. పార్లమెంటు అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని ప్రకటించడంతో పార్టీ కేడర్‌కు కొండంత అండ లభించిందన్నారు.ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జెసిఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పుత్త శివశంకర్‌రెడ్డితదితరులుపాల్గొన్నారు.

అమరజీవి త్యాగనిరతి వెలకట్టలేనిది: విజయ సాయి రెడ్డి

అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ కోసం చేసిన త్యాగం వెలగట్టలేనిదని జిల్లా వైయస్సార్సీపీ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. నగరంలోని మాగుంట లేఔట్‌లో గల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయ్ సాయి రెడ్డిపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిటీ నియోజకవర్గ సమన్వయకర్త ఖలీల్ అహ్మద్జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మంగలపూడి శ్రీకాంత్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు భూమి పూజ

విశాలాంధ్ర-అనంత సాగరం: మండలంలోని బొమ్మ వరం గ్రామంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మండల సచివాలయ కోఆర్డి నేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సచివాలయ కోఆర్డినేటర్ అక్కల రెడ్డి అంకిరెడ్డి మాట్లాడుతూ మండలంలో బొమ్మ వరం కేంద్రంగా శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి రెండు కోట్ల 60 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేశారన్నారు. నాలుగు రోజుల నుంచి పనులు జరుగుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంఎల్ఓ మధుసూదన్ రెడ్డి, వైకాపా నాయకులు ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

సోమవారం నుండి ఒంటిపూట బడులు

విశాలాంధ్ర-అనంతసాగరం: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల, ప్రైవేట్ పాఠశాలలో సోమవారం నుంచి ఒంటిపూట బడులు జరుగుతాయని ఎంఈఓ 1 ఏం బాలకృష్ణారెడ్డి, ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 7:45 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పాఠశాలలు పనిచేస్తాయని వారు తెలిపారు. పదోతరగతి పరీక్షలు జరుగుతున్న పాఠశాలలో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరుగుతాయన్నారు .